ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

# తెలుగు సాహిత్య ప్రక్రియల్లో దాన ప్రాశస్త్యం

**సురేశ్ కుశ్న పెల్లి**

పరిశోధక విద్యార్థి ఉస్మానియా విశ్వవిద్యాలయం

చెన్నూరు (గ్రామం, మండలం), మంచిర్యాల జిల్లా.

Article Received: 16/05/2025 Article Accepted: 29/06/2025

Published Online: 30/06/2025 DOI:10.53414/Sahithyatharangini.2025.2287

**కీలక పదాలు: తెలుగు సాహిత్యంలో దానం ఒక పవిత్రమైన ధర్మప్రక్రియగా విస్తృత స్థాయిలో ప్రచారం పొందింది. వేద, ఉపనిషత్, పురాణ, కావ్య, శతక, నాటక సాహిత్యంలో దాన గుణం గొప్పగా ప్రశంసించబడింది. భూదానం, విద్యాదానం, అన్నదానం, దీపదానం వంటి అనేక రకాల దానాలు సాహిత్యంలో ప్రస్తావించబడ్డాయి. భాగవతంలో బలిచక్రవర్తి దానాన్ని, వామనావతారాన్ని ఉదాహరణగా చూపించి దాన వైశిష్ట్యాన్ని వివరించారు. మహాభారతంలోని వ్యాస భోదనలు దానం యొక్క ధర్మపరమైన ప్రాముఖ్యతను చెప్పినవే. శతక సాహిత్యం, వేమన పద్యాలు, భోజరాజీయము వంటి గ్రంథాలలో దాన పరాకాష్ఠలు కనిపిస్తాయి. దానం ద్వారా వ్యక్తి నైతికత, మానవీయత, పరోపకారం వంటి విలువలను అలవరచుకోవచ్చు. దానం చేయడం వల్ల పుణ్యం కలుగుతుందని, సమాజానికి మేలు జరుగుతుందని గ్రంధాలు పేర్కొన్నాయి. దాన ప్రక్రియలోని విశిష్టతను తెలుగుసాహిత్యం సుస్పష్టంగా చాటింది. ఈ ప్రక్రియలో ధర్మం, నైతికత, పరోపకారం, త్యాగం, మానవీయత వంటి ముఖ్యమైన భావాలు ప్రతిఫలిస్తాయి.**

**కీలక పదాలు: దానం,తెలుగు సాహిత్యం,మానవీయత,శతకాలు,సమాజం**

**1.దానం:**కేవలం ఒక సూచన ప్రాయంగా ఉటంకింపబడిన ఈ దానం అనే పదం రాను రాను అత్యంత విస్తృతమైన అర్థం సంతరించుకొని ముఖ్యమైన పుణ్యకర్మలలో ఒకటిగా భావింపబడుతుంది. తపస్సు, జపము, ఇతర అనుష్ఠానాలతో సమానంగా ఈ దానం యొక్క విశిష్టత వర్ణింపబడింది. "ఋగ్వేదము" దీనిని 'దక్షిణ' గా పేర్కొన్నది (1.7256) లోకంలో దాన శబ్దాన్ని అనేక సందర్భాలలో ఉపయోగిస్తుంటాం. జీవనం మొదలైన నుండి చివరి

వరకు ప్రతీ ప్రత్యేక మరియు సాధారణ సందర్భాలలో దాన సంబంధ అంశాలను మాట్లాడుతూ ఉంటాము. దానం అంటే ఏమిటి? దానం ఎందుకు చేయాలి? దానం చేయడం వలన ప్రయోజనాలేమిటి? దానంపై అనేక చోట్ల సాహిత్యంలో ఎందుకు చర్చించడం జరిగింది. అనే విషయాలు మనోభావాలను ఆలోచింపజేస్తాయి. దానం లేక దక్షిణ అంటే అప్పటి కాలంలో కేవలం ఆవులు, బంగారం మాత్రమే. తరువాత అన్నదానం, విద్యాదానం, భూదానం, గోదానం, వస్త్రదానం, సువర్ణదానం కన్యాదానం మొదలైన పదాలు మన నిత్యజీవనంలో ఉన్నవే. ఈ అనేక దానాలు ఎంతో శ్రేష్ఠమైనవి అని గొప్పవైనవి అని కీర్తింపబడుతున్నాయి.

**2. దానం - అర్థ వివరణ**

సంస్కృత అర్థంలో "ద" అను శబ్దానికి "ఇచ్చుట" అని అర్థం. అందుకే ఇవ్వబడే దానికి 'దానం' అని పేరు. లోకంలో దానశబ్దాన్ని అనేక సందర్భాలలో ఉపయోగిస్తుంటాం. జీవనం మొదలైన నుండి చివరి వరకు ప్రతీ ప్రత్యేక మరియు సాధారణ సందర్భాలలో దాన సంబంధ అంశాలను మాట్లాడుతూనే ఉంటాం. అసలు దానం అంటే ఏమిటి? ఎందుకు దానం చేయడం. దానంవల్ల ప్రయోజనాలేంటి? దానంపై సాహిత్యంలో కూడా ఎందుకింత చర్చించారు? అనే విషయాలు మన భావాలను ఆలోచింపజేస్తుంటాయి. ఈ జీవన గమనంలో పలురకాల దానాల గురించి వివరాలుంటాయి. భూదానం, గోదానం, వస్త్రదానం, హిరణ్యదానం, కన్యాదానం, వాగ్దానం మొదలైన పదాలు మన నిత్యజీవనంలో ఉన్నవే. తమను తాము లోకానికి సమర్పణ చేసుకున్న సందర్భంలో ఏవీ ఆశించకుండా ఎదుటి వారికి ఉపయోగపడే సందర్భంలోనూ లోకంలో "దాన ప్రస్తావనలు" అధికంగా వచ్చాయి. ఇలాంటిదే త్యాగ భావన కూడాను. బ్రతికి ఉన్నంత కాలం జీవించి ఉన్నవారు కొందరైతే చనిపోయినా కూడానూ బ్రతికివుండే వారు కొందరే వారినే మహనీయులు, త్యాగమూర్తులు అంటాం. లోకంలో గొప్పగా బతకాలన్నా ఆయురారోగ్యాలతో ఉండాలన్న 'పెట్టి పుట్టాలంటారు'. ఈ మాటకర్థం కూడా దానము చేసుకొని ఉండి ఉంటేనే చక్కని జీవనం గడపగలుగుతాం అని అర్థం. అలాగే పుణ్యం కొద్దీ పురుషుడు దానం కొద్దీ పిల్లలు అనే సామెత కూడా దాన ఆవశ్యకతను తెలుపుతుంది.

3. **వివిధ సాహిత్య ప్రక్రియలో - దాన**

**ప్రస్తావన:** దాన ప్రక్రియను గురించి ఆయా సాహితీ ప్రక్రియలో ఎంత గొప్పగా వర్ణించాయి. చాందోగ్యోపనిషత్ దానినీ గురించి ఈ విధంగా ప్రస్తావించింది.

శ్లో. "తదేత్రయం శిక్షాదమం దానం దయామితి (20)"

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

"సద్గుణ జీవితానికి తపస్సు (సన్యాసం), దాన (దాన-ధర్మం), అర్జవ (సూటిగా ఉండడం), అహింస. అన్ని జీవులకు గాయం కానిది మరియు సత్యవాచన" అని చెప్పబడింది.

**3.1. భగవత్గీత దానం గురించి ఈ విధంగా వర్ణించింది:**

దానమనేది కాలాన్ని బట్టి, ఋతువులను బట్టి అవసరాన్ని బట్టి యోగ్యతను బట్టి వివిధ పద్ధతులలో చేయడం జరుగుతుంది. దాన ధర్మములు మోక్షసాధనములు అని ఉపనిషత్తులు తేల్చి చెప్పాయి. ఉపనిషత్తుల ప్రకారం దానం చేయుట వలన ఒక క్రమ శిక్షణ కలిగి మనుషులలో లోభము అనే దుర్గము పోతుంది అని చెప్పబడింది.

**శ్లో**. దాతవ్యమ్మంచు ఏ దానం - చేతుమనుపకారికి
దేశకాల పాత్రార్థమ్ము - అట్టి దానము సాత్త్వికం
(భగవద్గీత, అధ్యాయం 17, శ్లోకం 20)

తిరిగి ఉపకారం చేయలేని వారికి నిర్మలంగా దాత ఇచ్చే దానం సాత్విక దానం.

**శ్లో**. ప్రత్యుపకారమాశించి- ఫలార్తి చేయు దానము అప్రీతి పూర్వకంగాన - రాజసమ్మందు రర్జున (భగవద్గీత, అధ్యాయం 17, శ్లోకం 21)

ఓ అర్జున, దానం ఇచ్చేటప్పుడు అర్థి నుండి ఇలాంటి ప్రత్యుపకారం ఆశించ రాదు. ఏమి ఆశాచకుండా చేసే దానము మరియు అర్థి యొక్క అవసరాన్నీ గుర్తించి అడగక ముందే చేసే దానని <u>రాజాష దానం</u> అందురు.

**శ్లో**. దేశకాలాలు వర్ణించి - అపాత్రులందు చేసెడి అసస్కృత మవజ్ఞాతం - దానం తామస దానం (భగవద్గీత, అధ్యాయం 17, శ్లోకం 22)

దానమును ఒక గొప్ప దైవ గుణంగా కీర్తిస్తుంది. దానమనేది నిత్య కర్మ కావొచ్చు. లేదా నైమిత్తికమూ కావొచ్చు. విమలమో కావొచ్చును.

ఆకలి గొన్నవారికి ఆహారం ఇచ్చుట నిత్య దానం లేక నిత్యన్నదానం దీనిని అనేక దేవస్థానాలలో ఇతర సత్రాలు (ధార్మిక) సంస్థలలోనూ చూడవచ్చును.

**3.2. పురుషార్థములు:**

దానప్రసక్తి పురుషార్థములు అనగా ధర్మము, అర్థము, కామము, మోక్షములు వీటిని పురుషుడు తన జీవితంలో తప్పకుండా ఎదుర్కోవలసి ఉంటుందని శాస్త్ర సూచనలు తెలుపుతున్నాయి. వీటిపై ధర్మజుడు భీష్ముని ధర్మ సందేహములడుగుతాడు. ధర్మజుడు భీష్మునితో... పితామహా! ధర్మము, అర్థము, కామము, మోక్షములు అంటారు కదా! వాటిని ఎప్పుడు ఆచరించాలి? తెలపండి అని అంటాడు. అందుకు భీష్ముడు ధర్మరాజుతో

ధర్మనందనా! మనిషికి అర్థము మీద, కామము మీద కోరిక ఉండడము మంచిది కాదు. ఎప్పుడూ ధర్మము పగలు, కామము రాత్రి అర్థము తెల్లవారు జామున ఆచరించాలి. అని భీష్ముడు ధర్మజునికి వివరిస్తాడు. గురువులను, బ్రాహ్మణులను పూజించడం వలన పుణ్యం వస్తుంది. బ్రాహ్మణ నింద వేదాధ్యయన విసర్జన, అగ్నిని విడుచుట పాపము అని భీష్ముడు చెబుతున్నాడు. ధర్మరాజు భీష్మునితో మరలా ఈ విధంగా అంటున్నాడు. పితామహా! మీరు చెప్పింది నాకు అర్థం కాలేదు. ఇంతకూ "దానమున"కు ఎవరు అర్హులో వివరంగా చెప్పండి అని అడుగగా.... భీష్ముడు ఇలా సెలవిస్తున్నాడు. ధర్మపరులు, కోపము లేనివారు, సదా సత్యముపలుకు వారు, ధీరులు, తనపని తాను సక్రమంగా చేసేవారు. ఇంద్రియములను జయించేవారు, సర్వభూతములందు దయ కలిగినవారు దానము చెయ్యడానికి అర్హులు అంటున్నాడు. ఇంకా వేదాధ్యయనము చేయువారు, తత్త్వ విధులు అయిన బ్రాహ్మణులు దానము స్వీకరించుటకు అర్హులు అంటాడు. అర్హులు కాని వారికి దానము చేయుట తగదు. తాను చేసిన దానము వలన ఒక బ్రాహ్మణుడు తృప్తి చెందిన సర్వదేవతలు, మునులు, పితరులూ తృప్తి చెందుతారు. అని భీష్మాచార్యులు ధర్మరాజుకి వివరించాడు.

**3.3.పురాణంలో దాన ప్రస్తావన**

ప్రాచీన తెలుగు సాహిత్యంలో పురాణ ప్రక్రియ కూడా దానని గురించి అనేక సందర్భాలలో విరివిగా ప్రస్తావించింది. స్కంద పురణం, విష్ణు పురాణం, భాగవత పురాణం, పద్మ పురాణం, గరుడ పురాణం, కార్తీక పురాణం మొదలైన పూరాణాలని దాన ప్రక్రియను గురించి అనేక చోట్ల వివరించాయి.

కార్తీక పురాణము 6వ అధ్యాయం నుండి జనకమహారాజుకు వశిష్ఠుడు చెప్పిన దీపారాధన విధి మహత్యం. ఓ రాజ శ్రేష్ఠుడా! ఏ మానవుడు కార్తీక మాసము నెలరోజులూ పరమేశ్వరుని శ్రీమహావిష్ణువును పంచామృతాలతో స్నానం చేయించి, కస్తూరి కలిపిన మంచి గంధపు నీటితో భక్తిగా పూజించినచో అట్టివానికి అశ్వమేధ యాగము చేసినంత పుణ్యము దక్కును. అటులనే ఏ మానవుడు కార్తీక మాసమంతం దేవాలయమునందు దీపారాధన చేయునో వానికి కైవల్యము ప్రాప్తించును. దీప దానం చేయటం యెటులన పైడి ప్రతి తానే స్వయముగా తీసి శుభ్రపరిచి, వత్తులు చేయవలెను. వరి పిండితో గాని ప్రమిదవలె చేసి వత్తులు వేసి ఆవు నెయ్యి వేసి దీపం వెలిగించి ఆ ప్రమిదను బ్రాహ్మణులకు "దానమియ్యవలెను". శక్తికొలది దక్షిణ కూడా యివ్వవలెను. ఈ ప్రకారుడుగా కార్తీక మాసమందు ప్రతి దినము చేసి ఆఖరి రోజున వెండితో ప్రమిదను చేసి, బంగారముతో

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

వత్తిని చేయించి ఆవు నెయ్యి పోసి దీపం వెలిగించి ఈ నెలరోజులుగా "దానము" చేసిన బ్రాహ్మణునకే ఇది కూడా దానవిలచ్చిన యెడల సకలైశ్వర్యములూ కలుగుటయేగాక మోక్ష ప్రాప్తి కలుగును. దీపదానం చేయువారు యిట్లు వచింప వలెను. దానము చేయువారు చెప్పవలసిన మంత్రము "ఓం ఇదం ఏతత్ అముకం ఒమితి చిట్టా రోధనాత్ ఇదమేతత్ దారయిత్వా ఏతదిత ద్రుష్ట యామాస అముకమితి వస్తు నిర్దేశన మితి (స్మార్థం) అద్యరీత్యా రీతినా అధ్యయితి దేశకాల మాన వృత్యాది సంకల్పం దీత్యేతి

**ఉద్దేశ్యయత్ విసర్జుయేత్ అని ప్రాచ్ఛం దదామి (అని వేసం)**

ఎవరికీ తోచిన శబ్దం వారు చెప్పుకొన వచ్చును. దానము తీసుకొనువారు చెప్ప వలసిన మంత్రము దానం చేసేటప్పుడు ఆదానాన్ని పరిగ్రహించే వ్యక్తి ఈ దిగువ విషయాలను స్మరిస్తూ దానం తీసుకోవాలి.

ఓం... ఏతత్

......ఇదం

ఒమితి చిత్త నిరోధనస్మాత్ ఏతదిత కర్మణ్వే

ఇద్మితి కృత్య మిద్ధాత్ అముకం

స్వీయ ప్రవర చెప్పుకోవలెయును. ఆద్యరీత్య దేశకాల మాన పరిస్థితి రీత్యా సంకల్పం చెప్పుకొని దాత్వు సర్వపాప అనౌచిత్య ప్రవర్త నాదిక సమస్త దుష్పల వినాశనార్ధం అహంభో! పునః ప్రవర్త చెప్పుకొని ఇదం అముకం దానం గృహ్లోమె... ఇదమితి ద్రుష్టన్వాన అముక్షితి వస్తుదయః అని చెప్పుకొనుచు, పరిగృహామి లేదా స్వీగ్రుహ్లోమి అని అనుచూ స్వీకరించాలి.

**శ్లో.** "సర్వజ్ఞాన ప్రదం దివ్యం సర్వ సంపత్సుఖవాహం దీపదానం ప్రదస్వామి శాంతిరాస్తూ సదామమ"

అని స్తోత్రం చేసి దీపం దానం చేయవలెను దీని అర్ధం ఏమనగా. "అన్ని విధముల జ్ఞానం కలుగ జేయునదియు, సకల సంపదలుయిచ్చు నదియగును ఈ దీపదానము చేయుచున్నాను. నాకు శాంతి కలుగు గాక" అని అర్ధం. ఈ విధంగా దీప దానం చేసిన తరువాత బ్రాహ్మణ సమారాధన చేయవలెను. శక్తి లేని యెడల పదిమంది బ్రాహ్మణులకైననూ భోజన మిడి దక్షణ తాంబుల మివ్వవలెను ఈ విధంగా పురుషులుగాని, స్త్రీలు గానీ, ఏ ఒక్కరు చేసిననూ సిరి సంపదలు, విద్యాభివృద్ధి ఆయుర్వద్ధి కలిగి

సుఖింతురు అని చెప్పెను.

**గరుడ పురాణంలో సుఖశయ్యా దానం ఈ విధంగా చెప్పబడింది:**

పితృదేవతలను ఉద్దేశించి చేసే దానాలు 12 ఉంటాయి. సపిండీకరణం అయిన తదుపరి దాన ప్రక్రియలు చేస్తారు. 11వ రోజున ఇచ్చే దానాన్ని మృత శయ్యదానం అంటారు. 12వ రోజున చేసే దానాన్ని సుఖశయ్య దానము అని అంటారు. ఈ 11వ రోజున చేసే దానం మరణించిన వ్యక్తి యొక్క వస్తువులతో పాటు తాను ఉ పయోగించిన మంచమును కూడా దానం చేయడం జరుగుతుంది. దీనినే మృత శయ్యా 'దానం' అని అంటారు. సుఖశయ్య దానం అనగా కొత్తగా ఒక మంచాన్ని తయారు చేయించి, ఆ మంచానికి బలవత్తరమైన కోళ్ళు కలిగి ఉండేలా మంచి పట్టెలు కలిగి ఉండేలా తయారు చేయాలి. రెండు వస్తు క్రీలు తలగడలు, కింద పాదాలు పెట్టుకొనుటకు వీలుగా ఒక మంచి పాద పీఠి, సౌభాగ్య వస్తువులు, కాటుక, కుంకుమతో పాటు సుగంధ ద్రవ్యాలు, అలంకరణ చేసుకొనుటకు ఒక నిలువుటద్దం. దానిపై ఒక చాందిని పరిచి ఇద్దరు నూతన దంపతులను పిలిపించి వారిని నూతన వస్త్రాలతో అలంకరించి, అలంకార సామాగ్రితో పాటు అద్దమును, నూతన మంచమును పన్నెండవ రోజున వారికి 'శయ్యాదానము' అనే పేరుతో దానము చేస్తారు.

ఇలా ఇచ్చిన సుఖశయ్యను దానము పుచ్చుకున్న దంపతులు ఆ మంచమును వేరొకరికి విక్రయించకుండా వారే దానిని సుఖశయనార్థము ఉపయోగించుకోవాలి. అలా ఉ పయోగించకుండా దానిని వేరొకరికి ఇచ్చి ఆ నూతన దంపతులు నేలపై గాని, పాత శయ్యపై గాని శయనించినట్లయితే దానమిచ్చిన దాతకు ఆ దాన ఫలితం ఉండదు. యోగ్యులైన, అర్హత కలిగిన నూతన దంపతుల సుఖశయనానికై మంచమును దానమిస్తే అది ఆ యోగ్యులు కాక వేరొకరు దానిపై శయనిస్తే ఇచ్చిన ఫలితం దక్కదు. ఒక్కవేళ అలాకాక ఆ నూతన దంపతులే దాన కర్త ఇచ్చిన ఆ శయ్యపై సుఖశయనం గావిస్తే మరణించినటువంటి జీవుడు ఏ లోకంలో ఉన్న శయ్యా సుఖమును పొందుతారు. మానవుడు బ్రతికి ఉన్నంత కాలం తనతో పాటు తాను వాడిన కొన్ని వస్తువులపై మమకారాన్ని పెంచుకుంటాడు. తాను పోయిన తర్వాత కూడా వాటిపై ఆ ప్రేమ మమకారాన్ని వదులుకోలేదు. ముఖ్యంగా తాను పోయే వరకు తనను అంటిపెట్టుకొని సేవలందించిన మంచమును దానిపై ఉన్న ప్రేమను వదలలేకపోతాడు. ఇహలోకంలో ఆ మంచంపై అలసట, శరీర శ్రమ నుంచి తనను తాను ఏ విధంగా ఉపశమింపచేసుకున్నాడో పై లోకంలో కూడా అలాంటి అవస్థల నుండి సుఖశయనం పొందాలంటే తన వారు గానీ,

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

తన సంతానం గానీ, ఈ పితృ కర్మల దానాలలో భాగంగా పన్నెండవ రోజున సుఖశయ్య దానం చేయాలి. ఇలా చేయడం వలన మరణించిన వ్యక్తి పై లోకంలో సుఖశయనవకాశాన్ని పొందుతాడు. దానమిచ్చిన వ్యక్తికి కూడా వారి పితృదేవతల అనుగ్రహం కలిగి స్వర్గలోక ప్రాప్తి కలుగుతుంది. ఎవరిని ఉద్దేశించి దానము చేశారో ఆయనకు / ఆమెకు నక్షత్ర మండలంలో ఉత్తమమైనటువంటి శయ్యా సుఖం కలుగుతుందని శాస్త్ర వచనం. దాత మంచం దానం ఇచ్చేటప్పుడు ఈ మంత్రాన్ని చెప్పాలి. "తుభ్యం అహం సంప్రపదే నమమః" ఇది నీకు నేను ఇచ్చేస్తున్నాను. దీనిపై నాకు ఎలాంటి అధికారం లేదు. దీనిపై సర్వాధికారాలు నీవే. దీనిని నీవు సర్వవిధాల వాడుకోవచ్చు అని దానం ఇవ్వాలి. ఇలా ఇవ్వడం ద్వారా ఎంత ఎక్కువ కాలం ఆ దంపతులు ఆ మంచంపై సుఖశయనం గావిస్తే అంతకు వెయ్యి రెట్ల ఫలితం దాతకు కలుగుతుంది. (గరుడ పురాణం)

**దానము ఇవ్వవలసిన - తీసుకోవలసిన దినములు:**

ప్రదేశములు దానములు ఉత్తర, దక్షిణాయణ పుణ్యకాలములందు, గ్రహణకాలములందు, సంక్రమణ కాలములందు, అమావాస్య దినములలో, పౌర్ణమి రోజులలో, ఏదైనా ప్రత్యేక పర్వదినములలో దానము ఇచ్చుట, దానము పుచ్చుకొనుట ప్రశస్తమైందని తెలియుచున్నది. తీర్థయాత్రలలో పుణ్యక్షేత్రాలలో ఇచ్చిన దానాలు అత్యంత శ్రేష్టమైనవి.

"ద్రవిడ దేశంబునందుల దామ్రపర్ణి సహ్యజాకృత మాలాది సకల నదుల కెవ్వడేనిని భక్తితో
నేగి యచటఁ బొగిలి తర్పణ మొగిజేయ బుణ్యమొదవ్రి"!
(పోతన భాగవతము ఏకాదశ స్కంధము, 78వ పద్యం)

**తా :** ద్రవిడ దేశంలో తామ్రపర్ణి, కావేరీ మొదలైన నదులకు వెళ్ళి భక్తితో స్నానం ఆచరించి, తర్పణం చేస్తే మానవులకు పుణ్యం కలుగుతుంది. పై పద్యాన్ని బట్టి చేస్తే దానము అనేది పుణ్యనదీ తీరాలలో స్నాన మాచరించి, తర్పణం చేసినా, అట్టి ప్రదేశాలలో దానము గ్రహించుకున్న మానవులకు పుణ్యం కలుగుతుందని వివరించబడింది.

**భూదానం లేక క్షితి దానం:**

లోకంలో అన్ని దానాలలో కెల్లా భూదానమూ గొప్పదే. కృతయుగంలో హిరణ్యక్షుని కారణంగా భూమి శూన్యంలోకి దొర్లిపోతూంటే శ్రీహరి వరాహావతారం దాల్చి ఆ భూమిని తన దంష్ట్రాంగం (కోరలు) పై నిలిపి ఉద్ధవించాడు అని శాస్త్రములలో తెలియజేయబడింది.

సంక్షేత్రము, సమస్త సస్య సమృద్ధము అయిన భూమిని దానం చేయటం వలన అనంత పుణ్యఫలం లభిస్తుందని తెలియజేయబడినది. భూధానం వల్ల శంకరుడు సంప్రీతుడై దాతకు శివలోక ప్రాప్తిని అనుగ్రహిస్తాడట.

భూదానం చేయటం వల్ల బలిచక్రవర్తి ఎలాంటి ఉత్తమ గతులు పొందాలో కూడా పోతన భాగవతం వామనవతారంలో చూడవచ్చు. భూమిని దానం చేస్తానని చెప్పి చెయ్యక పోతే భూదాన ప్రాముఖ్యాన్ని పోతన కవి ఇలా వివరించాడు.

"క్షితి దానమిచ్చునతదును
సతి కాంక్షబరిగ్రహిందు నతదును దురిత
చ్యుతులై శత వత్సరములు
శత మఖలోకమున గ్రీడసల్పుదురెలమిన్"
(పోతన భాగవతం అష్టమస్కంధం, పద్యం 615, పుట.124)

భూమిని దాన మిచ్చేవాడు, అత్యంత కోరికతో తీసుకునేవాడు ఇద్దరూ దురితాలు వదులుకొని వంద సంవత్సరాలు ఇంద్రలోకంలో ఆనందంగా ఉంటారు. అందుకని ఏ దానమైన భూదానానికి సరిపోయినది కాదు అని బలిచక్రవర్తి వామనునికి 3 అడుగుల నేలను దానమిస్తున్న సందర్భంలో పలుకుతాడు.

**ఆరణ్య పర్వం - బ్రాహ్మణ దానం :**

వశిష్ఠుడు ఔర్వుని కథను తెలియచేస్తూ పూర్వం కృతవీర్యుడు అనే భూపతి ఉండేవాడు.

అతడు భృగువంశీయులు యాజ్యుడు. తన పురోహితులైన భృగువంశీయులకు అత్యధికంగా ధనధాన్యాదు లిచ్చి వాళ్ళను సుసంపన్నులను చేశాడు.
కృతవీర్యుడు స్వర్గస్తుడయ్యాడు. అతని వంశానికి చెందినవారికి ధనం అవసరముంది. వాళ్ళు వెళ్ళి భృగువంశీయులను యాచించారు. అప్పటికే చాలమంది భృగు వంశీయులు తమ చనాన్ని ఇతరులకు దానం చేసేశారు. కొందరు అత్యధికమైన ధనాన్ని భూమిలో పాతి పెట్టారు.

ఒకనాడు భీమసేనుడు కరమృగాలను వధించడానికై అరణ్యంలో సంచరించుచుండగా అతనికి భయంకరమైన మహాసర్పం కనిపించింది. ఆ అజగరం పాఠాత్తిగా వచ్చి మీద పడి భీముణ్ణి పట్టకుంది. అది పట్టుకోగానే దానికి ఉన్న వరబలం చేత భీముడు స్పృహ

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

కోల్పోయాడు. భీముణ్ణి వెతుకుతూ వచ్చిన యుధిష్ఠిరుడికి ఆ అజగరానికి మధ్య జరిగిన వాదనలో బ్రాహ్మణుడు ఎవరు? అన్న విషయంలో

బ్రాహ్మణ: కో భవేద్రాజన్ వేద్యం కించ యుధిష్ఠిన
బ్రహ్యతిమతిం త్వాం హి నాక్యైర ను మిమీమహే (వనపర్వం 180.20)
"సత్యము, దానము, ఓర్పు, మంచి శీలము, క్రూరత్వము లేకపోవడము, తపస్సు, దయ ఇవి ఎవనిలో ఉంటాయో, నాగేంద్ర! అతడు బ్రాహ్మణుడు. అని వివరణ ఇచ్చాడు యుధిష్ఠిరుడు.

**మహాభారతం వనపర్వం, 291**

ఒకనాడు వ్యాసుడు పొందవులను చూడటానికై కామాక్య వనానికి వెళ్ళాడు. వాళ్ళ అభివాదన సత్కారాదులను స్వీకరించి " యుధిష్ఠిరునితో " యుధిష్ఠిరా! తపస్సు చేస్తేనేగాని లోకంలో ఎవరూ మహా సుఖాన్ని పొందజాలరు. అని తపస్సు యొక్క గొప్పతనంతో పాటు దానం గొప్పతనాన్ని కూడా చెప్పెను.

పరిత్యజ్య ప్రియాన్ ప్రాణాన్ ధనార్థం హి మహామతే,
ప్రవిశన్తి నరా ధీరా: సముద్రమటవీం తథా,
కృషిగోరక్ష్యమిత్యేకే ప్రతిపద్యన్తి మానవాః పురుష్యా: ప్రేష్యతామేకే నిర్గచ్ఛన్తి ధనార్థనః
ఎంతో శ్రమపడి సంపాదించిన ధనాన్ని ఇతరులకు ఇవ్వడం అనేది చాల కష్టమైన పని.

దానమంత చేయ శక్యం కాని పని మరొకటి లేదు. అందుచేత దానం చాల గొప్పది అని నా అభిప్రాయం.

తస్మాద్దుఃఖార్జితస్యైవ పరిత్యాగః సుదుష్కరః,
న దుష్కరతరం దానాత్ తస్మాద్దానం మతం మమ (వనపర్వం. 259.31)
అన్యాయంగా సంపాదించిన ధనంతో దాన ధర్మం చేసినవానిని ఆ దానం మహాభయం నుండి రక్షించజాలదు.
అన్యాయాత్సముపార్తేన దానధర్మో ధనేన యః
క్రియతే న స కర్తారం త్రాయతే మహితో భయాత్. (వనపర్వం. 259.33)

దాన ప్రాశస్త్యాన్ని వర్ణిస్తూ వ్యాసుడు ముద్గలు డను బ్రాహ్మణుని కథ చెప్పాడు. ఆ

బ్రాహ్మణుడు ఉంచవృత్తితో ( కళ్ళాలలో రాలి పడి ఉన్న ధాన్యపుగింజలు ఏరుకొని వాటితో మాత్రమే జీవించు విధానముతో) సకుటుంబంగా జీవిస్తూ తపస్సు చేసుకుంటుండేవాడు. అతనిని పరీక్షించిటకై దుర్వాసుడు ఉన్మత్తబ్రాహ్మణ వేషంతో వరసగా ఆరు దీవాసాలు వచ్చి వారి అన్నం అంతా తినేసి వెళ్ళిపోయినా ముద్గలుని మనస్సులో ఏ మాత్రము వికారం కలగలేదు. దుర్వాసుడు అతనిని చాల ప్రశంసించి వెళ్ళిపోయాడు.

అనుశాసన పర్వం - దానం దీర్ఘాయువు : యుధిష్ఠిరుడు భీముణ్ణి ఈ విధంగా ప్రశ్నించాడు."ఎంత బలవంతుడైనా భాగ్యం (అదృష్టం) లేకపోతే ధనం పొందజాలరు. దుర్బలుడైనబ్ బుద్ధివిహీనునికి కూడా ఆదృష్టం చేత ధనం లభిస్తుంది. కొంతమంది ఎంత ప్రయత్నం చేసినా కూడా ఫలం పొందలేకుండా ఉన్నారు. కొంతమందికి పెద్ద ప్రయత్నం చేయకపోయినా ఫలం లభిస్తుంది. అని అడిగాడు. ఇలాంటి సందేహాల నివృత్తిలో భాగంగా ఇలా చెప్పటం జరిగింది.

ఈహమానః సమార్ఫమ్భాన్ యది నాసాదయేదనమ్,

ఉగ్రం తప: సమారోహేన్న హ్యానుప్తం ప్రరోపాతి. (అనుశాసన పర్వం. 163.11)

దానం చేస్తే భోగవంతుడవుతాడు. పెద్దలను సేవిస్తే మేధావి అవుతాడు. అహింస చేత దీర్ఘాయుర్దాయవంతు డవుతాడు అని పండితులు చెబుతున్నారు అన్నాడు భీముడు.

**రుక్మిణి కళ్యాణం-దాన గుణం:**

మహాభాగవతం అనబడే మహాపురాణము నందు దశమ స్కందం పూర్వ భాగములోనిది. విదర్భ దేశము నందు కుండిన అనే పెద్ద నగరం ఉంది. దానిని భీష్మకుడు అనే రాజు పరిపాలి స్తున్నాడు. అతనికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఆమె పేరు రుక్మిణి. శ్రీకృష్ణుని గుణగణాలు తెలుసుకున్న రుక్మిణి శ్రీ కృష్ణునినే భర్తగా పొందాలని కోరుకున్నది. కాని భీష్మకుని పెద్దకుమారుడు రుక్మి తన చెల్లెలు అయిన రుక్మిణిని తన మిత్రుడైన శిశుపాలునికి ఇచ్చి వివాహం చేయ తలపెట్టాడు. రుక్మికి ఎదురుచెప్పే ధైర్యం ఎవ్వరికీ లేక ఊరుకున్నారు. విషయం తెలుసుకున్న రుక్మిణీ దేవి ఎంతో దుఃఖంతో, ఆవేదనతో తనకు ఎవరు సహాయపడతారో నాయీ కోరిక ఎవరు తీరుస్తారో ? అని చింతించసాగింది.

కృష్ణుని తనకు భర్తగా ప్రసాదించమని తనకు భర్తగా ప్రసాదించమని ఆ దేవిని కోరుకుంది. ఆ తరువాత జగన్మోహనుడైన శ్రీకృష్ణున్ని రుక్మిణీదేవి చూసి, నా కల నెరవేరుతుందని ఆమె ఎంతో సంతోషించింది. శత్రురాజుల సమూహం చూస్తుండగానే రుక్మిణిని రథంపై ఎక్కించుకొని, తన పాంచజన్యాన్ని పూరించి అతి వేగంగా ద్వారకా నగరానికి తీసుకొని వచ్చి రుక్మిణీ దేవిని అతి వైభవంగా వివాహమాడాడు శ్రీకృష్ణుడు. ఇదే భాగవతంలోని

రుక్మిణీ కళ్యాణ ఘట్టం..

మ. వ్రతముల్ దేవగురుద్విజన్మబుధన్ వల్గా దానధర్మాదులున్ గతజన్మంబుల నీశ్వరున్ హరిజగ త్కల్యాణుఁగాంక్షించిచే సిరి నేనిన్ వసుదేవనందనుఁడు నా చిత్తేశుఁడౌఁగాకని ర్జితులై పోదురుగాక సంగరములోఁ జేదీశముఖ్యాధముల్

పూర్వజన్మమందు నేను హరిని గూర్చి నోములు, దేవతలకు, ఆచార్యులకు, బ్రాహ్మణులకు పండితులకు, శుశ్రూషలు, దాన ధర్మాలు మొదలైన వానిని అనగా సత్కార్యములను ఈశ్వర ప్రీతిగా చేసిన ఎడల, ఆ శ్రీకృష్ణ భగవానుడే నాకు భర్త కాగలడు. శిశుపాలాది నీచులు యుద్ధము నందు ఓడిపోవుదురు గాక !

**భోజరాజీయము:-**

అన్నదానపరుఁడగు విప్రుని కథ.

భోజనృపా! విను మతిథికి

భోజన మిదునతని కొరవు పుణ్యమహిన యం. భోజభవుఁడైన నెఱుఁగడు

నా జగమున నింత నంత నా నెచ్చోట

తార్పర్యం: ఓ భోజరాజా! విను. ఈ జగత్తులో వచ్చిన అతిథికి భోజనము పెట్టి సేవించినవాని పుణ్యము ఇంత, అంత అని కొలిచి చెప్పుట విధాతకు కూడా శక్యము కాదు. అన్నదాన పుణ్యమటువంటిది. భోజనము పెట్టి ఆదరించిన వాని పుణ్య మహిమ ఎనలేనిది.

క: అప్పుడు నయ్యనుజన్ముఁడు. తప్పక యతిథులకు సన్నదానము వినయం బొప్పఁగ నిడునదిగారణ మెప్పుడు సిరి గదల దతనియింట నృపాలా

తార్పర్యం: ఓ రాజా ! ఎవరైతే మానవజన్మ ఎత్తినందుకు వినయముతో అతిథులకు నిత్యాన్నదానము చేస్తుంటారో, వారి యింట లక్ష్మి స్థిరముగా ఉంటుంది. కదలదు. వారి జన్మ శ్లాఘ నీయమైనది.

వచ: ఇట్లయ్యన్నదమ్ములు ముప్వురు విభక్తులై పిన్నాతని నొంటి చేసి పెద్దవారిద్దఱు నొద్దికయై కలసి యుండి రట్లుండియుఁ గుటుంబ భారంబునందు బ్రుంగుడుపడి దానమానంబురందున లరసికొని తిరుగనె పోయెం గాని పరోపకారంబునకు నవకాశంబు లేదయ్యె, నతం డొంటియయ్యును దొంటియట్ల తన పట్టినవ్రతంబు వదలక యన్నదానంబు సేయుచుండె నంత నా పెద్దవారి యందు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

**శతక సాహిత్యం దాన ప్రాముఖ్యత:**

దానము సేయగోరిన వ। దాన్యున కీయంగ శక్తి లేనిచో నైనఁ బరోప కారమున కై యొకదిక్కునఁ దెచ్చియైన నీల బూనును, మేఘుఁడంబుధికి | బోయి జలంబుల చెచ్చి యీయడే వాన సమస్త జీవులకు వాంఛిత మింపెసలార భాస్కరా !

తాత్పర్యము: భాస్కరా ! మేఘములు తన వద్ద జలము లేనిచో సముద్రమునకు పోయి జలమును తెచ్చి సర్వ ప్రాణులకు వర్షముగా ధారపోయును. అట్లే పరోపకార బుద్ధిగల దాత తన వద్ద దానము చేయుటకు శక్తి లేకున్ననూ, ఇంకొకచోటి నుండియైనను తెచ్చి దానము చేసి తన వంతు పరోపకారమును చేయుచుందును. అతడికి సంపద ఉన్ననూ లేకున్ననూ రెండును సమానమే.దానము సేయనేరని, యధార్మికు సంపద యుండి యుండియున్ దానె పలాయనంబగుట, తథ్యము; బూరుగు మ్రానుగాచినన్ దాని ఫలంబు లూరక వృథా పడిపోవవె యెండి గాలిచే గానలలోన నేమిటికిఁ గాక యభోజ్యములౌట భాస్కరా !

తాత్పర్యము: భాస్కరా ! బూరుగు చెట్ల కాయలు తినుటకు పనికి రావు. అవి ఎండిపోయి గాలి వలన వృథాగా అడవిలో పడిపోవును. అట్లే దానము చేయని మనుష్యుని సంపద ఎవ్వరికీ ఉపయోగ పడక కొంత కాలము ఉండి నశించి పోవునని దీని భావము.

ధనము కూడబెట్టి ధర్మంబు సేయక
తాను దినక లెస్స దాచు గాక
తేనెటీగ గూర్చి తెరవరి కియ్యదా
విశ్వదాభిరామ వినురవేమ !

తాత్పర్యము: ధనం ఆర్జించి, కూడబెట్టి, దానం చెయ్యక, తాను తినక పోతే చివరికి ఆ ధనం మరెవ్వరిపాలో కాగలదు. తేనెటీగ పువ్వు పువ్వుకు తిరిగి తేనె సేకరించి కూడబెడితే చివరకు ఏ బాటసారో ఆ తేనెను అనుభవించినట్లు అగునని వేమన భావం.

కనకపర్వతమునఁ గాపురముండిన ననిమిషేశ్వరునకు నాశపోదు
కనకకుండలములు కర్ణుని నడుగఁడా ? విశ్వదాభిరామ వినురవేమ !

తాత్పర్యము: తాను బంగారుకొండయగు మేరువుపై నివసించుచుండి కూడా, ఇంద్రునికి ఆ తీరక కర్ణుని వద్దకు వచ్చి, బంగారు కుండలములు దానం కావాలని యాచించాడు కదా! ఇక వందలేండ్లును, కొంగ చెరువులో చిరకాలమును జీవించుచున్నవి. కానీ వాని

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

జీవితములు - వ్యర్థములు. అందుచే మానవుడు ధర్మార్థ కామ మోక్షాలను సాధించునట్లు జీవితాంతము బ్రతుకవలెను.

ముఖ్యంగా ఈ భారతం ఆనాటికీ ఈనాటికీ సమాజంలోని అన్ని పరిస్థితులకు, అన్ని సందర్భాలకు లువుటద్దంలా మెరసి పరిష్కారాన్ని అందిస్తుందిమనస్తత్వచిత్రణలోనూ, సామాజిక చిత్రణలోను, ధర్మావిష్కరణలోనూ, న్యాయనిర్ణయంలోనూ అత్యంత ప్రామాణికతను కలిగి ఉండి కాలదోషం అంటని పవిత్ర గ్రంథం. అందుకే భారతీయ సనాతన సాంప్రదాయంలో చతుర్వేదాల తరువాతి స్థానాన్ని పొంది, సమాజాన్ని ముందుకు నడిపించడంలో నేటికీ మహాభారతం ఎంతో అత్యున్నత విలువలను పాటిస్తూ మార్గనిర్దేశం చేస్తుంది. మానవుడు జీవించవలసిన విధానాన్ని,

మానవుని యొక్క నైతిక కార్యకలాపాలను, ధర్మజీవనం వలన కలిగే విశేషణాలను వివరించారు."

**ముగింపు:**తెలుగు సాహిత్యంలో దానం యొక్క

ప్రత్యేకతను గమనించిన వేరు వేరు రచయితలు కూడా దానగుణాన్ని అవసరానుగుణంగా ఎన్నో సందర్భ సారంగా ఆయా రచనలలో ప్రదేశాలలో తెలియజేశారు. భాగవతంలోని వామనావతారంలో, బలిచక్రవర్తి వద్ద

మూడడుగుల దానాన్ని పొందిన కథ మాధ్యమంగా దానప్రక్రియ వైశిష్ట్యం తెలిపే ప్రయత్నం జరిగింది.

అదేవిధంగా రంతిదేవుని కథ, శిబి చక్రవర్తి కథలన్నీ ప్రత్యేకంగా దానగుణాన్ని తెలియజేయడానికి చెప్పినట్టివే. ఆయా భాషల్లోని సాహిత్యాదులన్నింటిలోనూ ఈ ధోరణితో కూడుకున్న కథలు కనిపిస్తుంటాయి. పురాణాలలో కూడా ప్రత్యేకంగా ఈ అంశాలు ప్రస్తావించబడతాయి.సమయానుకూలంగా, వాతావరణానుకూలంగా చేసే ప్రక్రియలు చెప్పబడతాయి. ఉగాది పండుగ నుండి

ప్రపాదానం' చేయాలని చెప్పడం జరిగింది. ఇది జలదానం. చల్లని నీటిని వేడి కాలంలో అందించడానికి చలివేంద్రాల ఏర్పాటు దీనిలోని ఉద్దేశ్యం. ఆ అదేవిధంగా వైశాఖమాస మాహాత్మ్యంలో మాసంలో విసనకర్ర, చెప్పులు, నీరు, గొడుగుల వంటివి దానం చేసిన వారి జీవితం ఎప్పటికీ ఆనందమయంగా ఉంటుందని చెప్పబడింది. ఇటువంటి ఉదాహరణలు సాహిత్యం అంతా చూస్తే కోకొల్లలుగా కనిపిస్తుంటాయి.

**ఉపయుక్త గ్రంథాలు**

సంస్కృతాంధ్ర పదకోశము - జయంతి చక్రవర్తి, నవరత్న బుక్ హౌస్
శ్రీ మదాంధ్ర మహాభారతం. - (కవిత్రయం) తి. తి. దే
భగవద్గీత - గీతాప్రెస్, గోరఖ్ పూర్
పోతన భాగవతము - తి తి దే
దానం - విధానం - వేద సంస్కృతి పరిషత్, హైదరాబాద్. డా. సాగి కమలాకరశర్మ
శబ్దరత్నాకరం - బాలసరస్వతి బుక్ డిపో

తెలుగువారి పెదబాల శిక్ష - గాజుల సత్యనారాయణ
పద్మ పురాణం - శ్రీ ధూళిపాళ రామ్మూర్తి 1982
సంక్షిప్త మహాభారతం - గీతాప్రెస్,గోరఖ్ పూర్
శృంగార నైషధం - శ్రీనాథుడు 2014
భోజరాజీయము - కొండూరు వీర రాఘవా చార్యులు
గరుడ పురాణం - 2014. ఉచిత గురుకులఫౌండేషన్
విజయవిలాసం - చేమకూర వేంకట కవి
శ్రీమద్భాగవత సంగ్రహము - గీతాప్రెస్, గోరఖ్ పూర్